TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 23.11.2013, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **'తెలంగాణ ఏర్పాటు ఆఖరి దశ– అడ్డంకులు, పరిష్కారాలు'** అనే అంశంపై 97వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలుగా శ్రీ రాపోలు ఆనంద్ భాస్కర్, మెంబర్ ఆఫ్ పార్లమెంట్ (రాజ్యసభ), శ్రీ మల్లేపల్లి లక్ష్మయ్య, ఛైర్మన్, తెలంగాణ విద్యావంతుల వేదిక(టివివి), శ్రీ డి. ప్రకాశ్ రెడ్డి, హైకోర్టు సీనియర్ కౌన్సిల్, డా॥ శ్రవణ్ దాసోజు, టిఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యులు, శ్రీ చిక్కుడు ప్రభాకర్, స్టేట్ సెక్రటరీ, తెలంగాణ ప్రజా ఫ్రంట్, శ్రీ ఇక్బాల్ అహ్మద్ ఇంజనీర్, ముస్లిం స్కాలర్ మరియు హిస్టోరియన్ తదితరులు వక్తలుగా పాల్గొన్నారు. ఈ చర్చా కార్యక్రమానికి మాజీ ఎమ్ఎల్ఎ, మరియు ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ శ్రీ కొమ్మిడి నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు.

యుపిఎ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి 10 జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని డిసెంబర్ 20 లోపు ఏర్పాటు చేయడం ఖాయమని ఎంపి శ్రీ రాపోలు ఆనంద్ భాస్కర్ స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన విషయంపై నిర్ణయం తీసుకునేందుకు 12 సం॥లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యయనం చేసిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ మరియు అన్ని శాఖల నుంచి నివేదికలు తెప్పించుకున్న అనంతరం 10 జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. కేంద్రం జిఎమ్ఓ కు ముఖ్యమంత్రి అభిప్రాయం చెప్పమంటే సిఎం తప్పించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేశారని ఆయన విమర్శించారు.

ప్రత్యేక రాష్ట్ర నిర్ణయంపై నిర్నీత సమయంలో ఒపీనియన్ పంపకపోతే ప్రెసిడెంట్‌కునిర్ణయం తీసుకునే అవకాశం ఉందని, ఆర్టికల్ 371డి, 371ఇ గురించి హైకోర్టు సీనియర్ కౌన్సిల్ శ్రీ డి. ప్రకాష్ రెడ్డి వివరించారు. తెలంగాణాను అడ్డుకునే ప్రయత్నంలో అవకాశవాదులు జారుడు మెట్లపైన ఉన్నారని, వారు ఏ గోతిలో పడతారో వారికే తెలియదన్నారు.

కోస్తాంధ్ర రాజకీయ నేతలు ఆధిపత్యం కోసం పోటీ పడుతూ తెలంగాణలోని వనరులను దోపిడీ చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, భారత రాజ్యాంగంలో రాష్ట్ర విభజన రాష్ట్రం చేతిలో కాకుండా కేంద్రం చేతిలో ఉండాలని అంబేద్కర్ స్పష్టంగా రాజ్యాంగంలో పొందుపరిచారని శ్రీ మల్లేపల్లి లక్ష్మయ్య పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేంతవరకూ పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సీమాంధ్రుల ఆర్థిక మూలాలపై దెబ్బపడుతుందనే భయంతో వారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుండా అడ్డుకుంటున్నారని డా॥ శ్రవణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హైద్రాబాద్‌పై పూర్తి అధికారాలు తెలంగాణ రాష్ట్రానికే చెందాలని, లేని ఎడల మరో ఉద్యమం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర విభజనపై తెలంగాణ ప్రజలకు సమన్యాయం జరగటం లేదని శ్రీ ఇక్బాల్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.

నాగార్జున సాగర్ పై పట్టుకోసం మునగాల, పోలవరం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని ముంచడానికి భద్రాచలాన్ని అడుగుతున్నారని, దానివలన లక్షలమంది ఆదివాసులు తమ ఉనికిని కోల్పోతారని శ్రీ చిక్కుడు ప్రభాకర్ తెలిపారు.

తెలంగాణను అడ్డుకునేందుకు గడ్డిపోచ దొరికినా దాన్ని అడ్డుపెట్టుకుని ప్రత్యేక రాష్ట్ర ప్రక్రియను ఆపడానికి ప్రయత్నాలు చేస్తున్న సీమాంధ్ర ప్రజల గురించి, తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న అడ్డంకుల గురించి శ్రీ కొమ్మిడి నర్సింహారెడ్డి గారు అనేక విషయాలు వివరించారు.

**నీరజ**

**టిఆర్‌సి**

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org